# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

సోమవారం | 14 | ఆగష్టు | 2023 | పేజీలు : 7






## చేతి వృత్తులకు...
# బీసీ బంధు చేయూత

**– కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**
**–ఈ పథకం ఆరంభం మాత్రమే దశలవారీగా అందరికీ వర్తిస్తుంది**
**– బీసీ ఎస్సీ ఎస్టీల ఆరాధ్య దైవం కేసీఆర్**
**– పేదల ఆత్మగౌరవ పథకాలు తెలంగాణలోనే సాధ్యం**

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 13 (మనంప్రతినిధి) :** చేతివృత్తుల వారికి చేయూతనిచ్చే పథకమే బీసీ బంధు అని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ బంధు పథకం చెక్కుల పంపిణీలో భాగంగా మొదటి విడతగా ఆదివారం కొత్తగూడెం క్లబ్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా సమక్షంలో 300 మంది కులవృత్తిదారులకు లక్ష రూపాయలు చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ, బీసీలకు ఆర్థిక సాయం అందించే దశలో ఇది ఆరంభం మాత్రమే అని ఈ ప్రక్రియ దశల వారీగా ఉంటుందని దీంతో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని వనమా తెలిపారు. నానాటికి దిగజారుతున్న పరిస్థితుల్లో బీసీలకు ఆర్థిక తోడ్పాటు అందించే క్రమంలో చేతివృత్తిదారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం ఎంతో గొప్పదని ఎమ్మెల్యే వనమా కొనియాడారు. ప్రతి ఒక్క లబ్ధిదారునికి లక్ష రూపాయలు పూర్తి సబ్సిడీగా అందజేస్తున్నామని, ఈ క్రమంలో బీసీ బంధు లబ్ధిదారులు ఆర్థికంగా ఎదగాలని వనమా కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా తెలంగాణ ప్రభుత్వం కోట్లాది రూపాయలతో పలు సంక్షేమ పథకాలను అమల్లోకి తెచ్చిందని, తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న పథకాలు దేశంలో మరే ఇతర రాష్ట్రం కూడా అమలు చేయడం లేదని, పేదల పట్ల సీఎం కేసీఆర్ కున్న శ్రద్ధ ఎలాంటిదో అర్థం చేసుకోవాలని వనమా తెలిపారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా ఉందని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే వనమా కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 46 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నామని త్వరలోనే పేదలకు గృహలక్ష్మి పథకం కింద నియోజకవర్గంలో పక్కా గృహాలు కట్టిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని ప్రతిపక్షాలను నమ్ముకుంటే తెలంగాణ రాష్ట్రం అంధకారమవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల .....జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ, బిసి కులవృత్తుల అభివృద్ధి 6లో..



# రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే...

**– అబద్ధాలు, మోసాలతో కెసిఆర్ ప్రజలను మోసగిస్తుండు**
**– పదేళ్లలో భద్రాద్రి కి రూపాయైనా నిధులు విడుదల చేశారా**
**– ఏ మొహం పెట్టుకొని ప్రజలను ఓటు అడుగుతారు**
**– 'మనం' ఇంటర్వ్యూలో భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య**

**భద్రాచలం, జూలై (25 మనం న్యూస్):** దక్షిణ అయోధ్యగా పిలవబడే భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారు కొలువైన పుణ్యక్షేత్రం, భారతదేశ వ్యాప్తంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎంతో ఘన కీర్తి కలిగిన భద్రాచలం నేడు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వలన అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఇక్కడ కాంగ్రెస్ గెలవడం వల్లనే ప్రభుత్వం పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. అందుకే నిధుల విడుదల లేదనేది తెలుస్తోంది. అలాగే నియోజకవర్గ సమస్యలు, ఐదు పంచాయతీల విలీన సమస్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై భద్రాచలం ఎంఎల్ఏ పొదెం వీరయ్యతో మనం ప్రత్యేక ఇంటర్వ్యూ జరిపింది.

వివరాలు 6లో...

# గృహలక్ష్మి దరఖాస్తులకు మూడు రోజులా... మద్యం దుకాణాలకు 20 రోజుల గడువా..?



**– ఇందిరమ్మ రాజ్యం రాగానే ప్రతి పేదవాడికి రూ.5లక్షలతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు**
**– మాయల పకీరు మాటలకు కాలం చెల్లే రోజులు వచ్చాయ్**
**– తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం, ఆగష్టు 13(మనం బ్యూరో):** గృహలక్ష్మి పథక దరఖాస్తుకు కేవలం మూడు రోజులు మాత్రమే గడువిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మద్యం దుకాణాలకు ఇరవై రోజులు గడువు ఇచ్చిందని ఇదేం పద్ధతంటూ తెలంగాణ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ పై తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి మండిపడ్డారు. గృహలక్ష్మి పథకానికి ఎలా దరఖాస్తు చేయాలి... నియమ నిబంధనలు ఏంటి అని వివరించే నాథుడే లేడని విమర్శించారు. ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి గ్రామంలో ఆ ప్రాంత ముఖ్య నాయకుడు హరినాథబాబు ఆధ్వర్యంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత వెంకటగిరి రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామవాసులు పొంగులేటికి భారీ ర్యాలీతో ఘనస్వాగతం పలికారు. కోలాట నృత్యాల నడుమ క్రేన్ తో భారీ గజమాలను వేసి 6లో..

# ప్రగతి మైదానంలో ఫంద్రాగస్టు వేడుకలు

## ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ ప్రియాంక



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 13 (మనం ప్రతినిధి) :** ఆదివారం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని ప్రగతి మైదానంలో జరుగుతున్న 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లును కలెక్టర్ డాక్టర్ ప్రియాంక పరిశీలించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ కాంతారావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. 15వ తేదీ ఉదయం 11 గంటలకు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. తదుపరి ముఖ్య అతిధి జిల్లా ప్రజను ఉద్దేశించి ప్రసంగిస్తారని చెప్పారు. పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి, అధికారులకు ప్రసంశా పత్రాలు జారీ, అసెట్స్ పంపిణీ, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన స్టాళ్ల పరిశీలన ఉంటుందని చెప్పారు. అధితులు, ఆహూతులు కూర్చోనేందుకు వీలుగా షామియానాలు, కుర్చీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మంచి నీరు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పోలీస్,పరేడ్, గౌరవ వందనం వివరాలను రిజర్వ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లయ్య, మున్సిపల్ ఏఈ రాము, టిపిఓ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

## పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సండ్ర
## ఘనంగా స్వాగతం పలికిన రేజర్ల నాయకులు



**సత్తుపల్లి, ఆగస్టు 13(మనం న్యూస్):** సత్తుపల్లి మండల పరిధిలోని రేజర్ల గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన తడికమళ్ళ సందీప్(సిద్దు), మేకల రవి గద్దల నాగరాజు, తడికమళ్ళ అనిల్ ల ఆధ్వర్యంలో కాలనీకి చెందిన యువతతో పాటు 25 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరిని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య బీఆర్ఎస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి యువకులు ఉత్సాహంతో గ్రామ శివారు నుండి బైక్ ర్యాలీతో జై సండ్ర , జై బి ఆర్ ఎస్ నినాదాలతో ర్యాలీ నిర్వహించి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన, సంక్షేమ పథకాలకు, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సారధ్యంలో గ్రామ అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీతోనే మరింత అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలని ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ పార్టీ కోసం సైనికుల్లా పనిచేయాలని తెలిపి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కూసంపూడి రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, అత్మ చైర్మన్ వనమా వాసు, మండల నాయకులూ శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, భీమిరెడ్డి గోపాల్ రెడ్డి, చింతల సురేంద్ర రెడ్డి, ఉప సర్పంచ్ మద్దికుంట్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి గుర్రాల సురేష్, మిక్కిలి వెంకటేశ్వరరావు, నంద్యాల వెంకటరెడ్డి , ఎర్రబాబు, దేశిరెడ్డి నాగిరెడ్డి, రామాలయం చైర్మన్ గొర్ల చెన్నారెడ్డి, ఖమ్మంపాటి రాంబాబు, బొందల కోటేశ్వరరావు, ఆలయ చైర్మన్ చప్పల సోములు, దుగ్గిరాల రాంబాబు, గ్రామ బిఆర్.యస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ధన్యజీవి వనమా సత్యం

## – పార్టీకి అతని సేవలు చిరస్మరణీయం

**ఏన్కూరు, ఆగస్ట్ 13(మనం న్యూస్):** సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు వనమా సత్యం 15వ వర్ధంతిని మండల పరిధిలోని ఆరికాయలపాడు గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆయన స్తూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. సీనియర్ నాయకులు రేళ్ళ సుబ్బయ్య జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన సభలో సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్ మాట్లాడుతూ వనమా సత్యం అమరజీవి అని, తను నమ్మిన సిద్ధాంతం కోసం పాటుపడ్డాడని, పార్టీని గ్రామంలో బలోపేతం చేయడానికి కృషి చేశాడని, అతను భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ అతని ఆశయాలను ముందుకు తీసుకెళ్దామన్నారు. పార్టీని ఈ గ్రామంలో ముందుకు నడిపించడమే అతనికిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అమరనేని వీరభద్రం, గ్రామ కార్యదర్శి గారపాటి రాఘవులు, నాయకులు సత్యం రెడ్డి, మీరా, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## బోదకాలు టాబ్లెట్లు పంపిణీని తనిఖీ చేసిన డబ్ల్యూహెచ్వో బృందం

**మధిర, ఆగస్ట్ 13(మనం న్యూస్):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా మండలంలో ఇంటింటికి తిరిగి బోధ వ్యాది మాత్రలు మ్రింగొంచే కార్యక్రమంను పిహెచ్సి వైద్యులు డా పృథ్వి ద్వారా డబ్ల్యూహెచ్వో బృందం డా రాజేంద్ర కుమార్ సింగ్, మడుపల్లి ఎస్సి కాలనీలో జరుగుతున్న టాబ్లెట్ పంపిణీ కార్యక్రమాన్ని సందర్శించి ఫీల్ పారా మెడికల్ సిబ్బంది కి పలు సూచనలు ఇచ్చారు. ఈ పదిరోజులు ఇంటికి ఇంటికి తిరుగుతూ ఎవరు మిగిలి పోకుండా అందరూ టాబ్లెట్ లు మ్రింగె విధంగా పూర్తి చేయాలి అని వివరించారు.ఈకార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది లంకా కొండ య్య ఎఎన్ఎమ్ లు లీలా, సునీలా, హెచ్ఎ నాగేశ్వరావు ,ఆశ వర్క్ లు అంజమ్మ ,నిర్మల సునీత,అరుణ, తదితరులు పాల్గొన్నారు.



## కోటిరత్నమ్మకు తాళ్లూరి పంచాక్షరయ్య నివాళి

**బూర్గంపహాడ్, ఆగస్టు 13 (మనం న్యూస్) :** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో డా.సండ్ర కృష్ణ ప్రసాద్ అమ్మ కోటిరత్నమ్మ మరణించిన విషయం తెలిసి వారి నివాసానికి వెళ్లి తాళ్లూరి పంచాక్షరి లేటెస్ట్ ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరు పంచాక్షరయ్య అమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యుల పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ పిఏసిఎస్ ఛైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, ఇరవెండి మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీ కృష్ణ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మణ్యం, బిఆర్ఎస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు మంద ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తొకల సతీష్, గంగరాజు,బర్ల ప్రవీణ్ గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య



**మధిర,ఆగస్ట్13(మనం న్యూస్):** మధిర మండల పరిధిలోని మహాదేవపురం గ్రామానికి చెందిన కనపర్తి రాము వయసు 24 తండ్రి నరసయ్య అనే వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు పూర్తిగా తెలియాల్సి ఉంది.

## మానవత్వం చాటిన ఎమ్మెల్యే సండ్ర
### క్షతగాత్రులను హాస్పటల్ కు తరలింపు



**సత్తుపల్లి, ఆగస్టు 13(మనం న్యూస్) :** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ముందుండే సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మరోమారు గొప్ప మనసును చాటుకున్నారు. సత్తుపల్లి పట్టణం పరిదిలోని వేంసూరు రోడ్డు అర్బన్ పార్క్ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు రోడ్డు ప్రమాదానికి గురవగా అటుగా వెళుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వాహనాన్ని ఆపి హుటాహుటిన క్షతగాత్రులను స్థానిక హాస్పత్రికి తరలించి వైద్యులు తో మాట్లాడి మెరుగైన వైద్యాన్ని అందించాలని తెలిపారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి, ఆగస్టు 13(మనం న్యూస్) :** సత్తుపల్లి మండలం పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన తాళ్లూరి నరసింహ ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. గ్రామానికి చెందిన గొల్లమండల భారతి, గురజాల మాణిక్యం లు మరణించగా వారి చిత్రపటాలకు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితోపాటు జెడ్పీటీసీ కూసంపూడి రామారావు, మండల నాయకులూ శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు తుంబురు కృష్ణారెడ్డి, గంగారం సొసైటీ అధ్యక్షులు మందపాటి వెంకటరెడ్డి, వెంపటి చంద్రం, గ్రామ సర్పంచ్ దేశిరెడ్డి రంగారెడ్డి, ఉప సర్పంచ్ వేల్పుల కృష్ణ, గోపి సురేష్, బాలాజీ రెడ్డి, అత్మ ఛైర్మెన్ వనమా వాసు, పాకాలపాటి శ్రీనివాసరావు, యలమంచి ఉమామహేశ్వరరావు, అవినాష్, తిప్పర్తి ఈశ్వర్, గజ్జెల్లి కృష్ణ తదితరులున్నారు....

## లయన్స్ క్లబ్ ఆఫ్ మధిర గోల్ ఆధ్వర్యంలో వితరణ

**మధిర,ఆగస్ట్ 13(మనం న్యూస్ ):** లయన్స్ క్లబ్ ఆఫ్ మధిర గోల్ ఆధ్వర్యంలో జిలుగుమాడు ఆదరణ ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ వి డి జి 2 పీఎంజేఎఫ్ లయన్ నంబూరు మధుసూదన్ రావు ఆర్థిక సహకారంతో 50 కేజీల బియ్యం 10 కేజీల కందిపప్పు అందజేసారు. ఈ కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ వనమా కిరణ్ కుమార్, కార్యదర్శి లయన్ వంగవీటి రాజశేఖర్, కోశాధికారి లయన్ కాజా కిరణ్ కుమార్, కో ఆర్డినేటర్ లయన్ చారుగుండ్ల వెంకట లక్ష్మి నరసింహారావు, ఉపాధ్యక్షులు లయన్ కుంచం కృష్ణారావు, లయన్ కురువెళ్ళ వెంకట పురుషోత్తమరావు, కాజా చక్రధర్ రావు నిస్సి హరిని తదితరులు పాల్గొన్నారు.



# జంతు ప్రేమికులు..ఆ దంపతులు

## ప్రతి నిమిషం..జంతువుల సేవకే అంకితం.. పట్టణ ప్రజల ప్రశంసలు..







**భద్రాచలం ,ఆగస్టు 13( మనం న్యూస్):** జగమంత కుటుంబం నాది ఏకాకి జీవితం నాది అనే పాట చాలామందికి గుర్తు ఉండే ఉంటుంది. భద్రాచలం పట్టణానికి చెందిన ఎల్వి ఉదయ్ కుమార్, రామలక్ష్మి దంపతులు తమ జీవిత పరమార్ధాన్ని మూగ జంతువుల సేవలో గడుపుతూ తరిస్తున్నారు. వివరాల్లోకెళ్తే .. భద్రాచలం పట్టణానికి చెందిన ఎల్వి ఉదయ్ కుమార్ గుర్తించ టీవీ మెకానిక్. ఉదయ్ కుమార్, రామలక్ష్మి లకు మొదటి నుంచి జంతువులు, పక్షులపై అభిమానం కలిగింది .ఆ అభిమానంతో వాటికి ఏమైనా ప్రమాదం జరిగితే క్షణాల్లో ప్రత్యక్షమై ప్రధమ చికిత్స చేసి వెంటనే వెటర్నరీ వైద్యశాలకు తరలించి అవి నయం అయ్యేంతవరకు కంటి రెప్పల కాపాడుతూ ఉంటారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉదయ్ కుమార్ తన వృత్తిని కొనసాగిస్తూనే జంతువులకు, పక్షులకు ఎటువంటి ప్రమాదం జరిగిన వాటిని సకాలంలో వైద్యం అందించి అవసరం అయితే తన ఇంట్లోనే ఆశ్రయం కల్పిస్తున్నారు. రహదారి, ఇతర ప్రాంతాలలో మూగ జీవాలు కనపడిన వాటిని ఇంటికి తీసుకువచ్చి ఏలోటు లేకుండా ఆహారం సమయానికి వైద్యం అందిస్తూ కన్నా బిడ్డల్లాగా చూసుకుంటున్నారు. ఇప్పటివరకు ఉదయ్ కుమార్ ఇంట్లో గ్రామ శునకాలు 50 వరకు ఉన్నాయంటే, మూగజీవాల పట్ల ఉదయ్ కుమార్, రామలక్ష్మి దంపతులకు ఉన్న వాత్సల్యం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ఉదయ్ కుమార్ బయట తిరిగి ఆపదలో ఉన్న శునకాలను తీసుకువస్తే తన తన అర్ధాంగి రామలక్ష్మి వాటికి ప్రతిరోజు స్నానం చేపించి, మూడు పూటలా భోజనం వండి పెట్టటం మల మూత్రాలను శుభ్రం చేయటం నిత్యం జరిగే ప్రక్రియ. ఇంటిలో ఒక కుక్క ఉంటే వాటి మల మూత్రాలను శుభ్రం చేయాలంటేనే ఇబ్బంది పడే ఈ రోజుల్లో, 50 కుక్కలను పెంచి వాటికి ఆహారం, మల మూత్రాలను శుభ్రం చేయటమంటే మామూలు విషయం కాదు. ప్రతిరోజు 20 కేజీల అన్నం వండాలి. తిన్నాక వాటి మలాన్ని శుభ్రం చేయాలి .ఉదయ్ కుమార్ సేవ కార్యక్రమాల్లో తన అర్ధాంగి కూడా సహకరించటం నిజంగా ఆ గ్రామ సింహాలకు దేవుడిచ్చిన వరం. మూగ జీవాల కోసం ఒక వాహనాన్ని ఏర్పాటు చేసుకొని తన వృత్తి ద్వారా వచ్చిన డబ్బులతో వాటిని పోషిస్తున్నారు. కొన్ని సందర్భాలు స్థానికంగా సరైన వైద్యం అందకపోవడంతో, జంతు ప్రేమికుల ఆర్థిక సహకారంతో హైదరాబాద్, విజయవాడ నగరాలకు పంపి ప్రైవేట్ వైద్యం చేయించేవారు. దాతల సహకారంతో వెటర్నరీ ఆసుపత్రికి ఆక్సిజన్ సిలిండర్, అంబు బ్యాగ్ ,పల్స్ మీటర్ అందించడం జరిగింది .కరోన సమయంలో పశువులకు, కుక్కలకు ప్రతిరోజు రెండు పూటల ఆహారం అందించేవారు. వేసవి కాలంలో జంతువులకు, కోతులకు తాగేందుకు మంచి నీరు ఏర్పాటు చేసేవారు. భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా కుమార్ అంటే తెలియని వ్యక్తి లేరంటే ఆశ్చర్యం కలగక మానదు. 24/7లో 18 గంటలు మూగజీవాలు,పక్షులపైనే సమయం కేటాయిస్తారు. ఈ సేవను గత కొన్ని కొనసాగిస్తూనే తన కుటుంబ పోషణకు తన వృత్తిని కొనసాగిస్తున్నారు. మూగజీవాల పట్ల ఇంతటి సేవను కనబరుస్తున్న ప్రభుత్వం, అతని సేవలను గుర్తించడం లేదని జంతు ప్రేమికులు పట్టణ ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆగస్టు 15 న స్వాతంత్ర దినోత్సవం నాడు ప్రభుత్వం తరపున సన్మానించాలని, జంతు ప్రేమికులు ప్రజలు కోరుతున్నారు.

## ఉత్తమ సింగరేణియన్, ఉత్తమ కార్మికులకు పంద్రాగస్టు వేడుకలలో సన్మానం





**భద్రాద్రి కొత్తగూడెం , ఆగస్టు 13 (మనం ప్రతినిధి) :** 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఏరియాకు గాను ఉత్తమ సింగరేణియన్ గా భూక్యా సక్రు, ఈ.పి. ఆపరేటర్, జేవిఆర్ ఓసి మరియు ఉత్తమ కార్మికులుగా బడిస శివరాం, ఫోర్మేన్, పద్మావతిఖని, గుండా వెంకట రావు, కన్వేయర్ ఆపరేటర్, పద్మావతిఖని, దాట్ల నెహ్రూ రాజు, ఈపి ఆపరేటర్, గౌతంఖని ఓసి, గడ్డం నర్సింగ రావు, ఈపి ఎలక్ట్రీషియన్, గౌతంఖని ఓసి, తీగల క్రాంతి కుమార్, ఈపి ఆపరేటర్, జేవిఆర్ ఓసి, బానాల వెంకటేశ్వర్లు, ఫోర్మేన్ ఇంచార్జ్ (ఎలక్ట్రికల్) జేవిఆర్ ఓసి, సంద్రి శ్రీనివాస్, హెడ్ ఓవర్ మన్, కిస్తారం ఓసి, ఐనవెల్లి శ్రీనివాస రావు, ఫిట్టర్, కిస్తారం ఓసి, ఎన్. నాగేందర్ రావు, ఎలక్ట్రీషియన్, జేవిఆర్ సిహెచ్పి ఎంపిక చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. వీరిలో ఉత్తమ సింగరేణియన్ గా ఎంపికైన భూక్యా సక్రు, ఈ.పి. ఆపరేటర్ కి సింగరేణి కార్పొరేట్ సెంట్రల్ ఫంక్షన్ లో జరుగు 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో సింగరేణి కాలరీస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ చే సన్మానం జరుపబడునని ఏజీఎం పర్సనల్ శామ్యూల్ సుధాకర్ తెలిపారు. అలాగే ఉత్తమ కార్మికులుగా ఎంపిక చేయబడిన వారికి స్వాతంత్ర దినోత్సవం నాడు రుద్రంపూర్ ప్రొ.జయశంకర్ గ్రౌండ్స్ నందు ఉదయం 09 గంటలకు జరుగు 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేంరాజు చేతుల మీదుగా సన్మానం జరుగుతుందని ఏజిఎం తెలిపారు.

## వృత్తి శిక్షణ తరగతులకు దరఖాస్తుల ఆహ్వానం



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 13 (మనంప్రతినిధి)** కొత్తగూడెం ఏరియా మరియు, సింగరేణి ప్రభావిత పరిసర గ్రామాలలో నివాసం ఉంటున్న మహిళలకు కొత్తగూడెం ఏరియా ఏజీఎం (పర్సనల్) పి. సామ్యూల్ సుధాకర్ సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ తరగతులు (టైలరింగ్, బ్యూటిషన్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్ మరియు కంప్యూటర్ కోర్స్) శిక్షణ పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు సుధాకర్ తెలిపారు. కొత్తగూడెం ఏరియాలోని సింగరేణి సేవా సమితి రుద్రం పూర్, గౌతమ్ పూర్, రామవరం మరియు పెనగడప సెంటర్లలో నిర్వహించడం జరుగుతుందని ఆసక్తిగల మహిళలు ఈ యొక్క అవకాశమును సద్వినియోగం చేసుకోవాలన్నారు. దరఖాస్తులను సింగరేణి సేవా సమితి కొత్తగూడెం ఏరియా కోఆర్డినేటర్ సిహెచ్. సాగర్ కు అందించాలని తెలియజేశారు.

## సిఎస్సి హెల్త్ కేర్ ఆరోగ్య పరీక్ష కేంద్రం ప్రారంభం

### ఖబరస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభించిన ఎంఎల్ఏ మెచ్చా








**దమ్మపేట, ఆగస్టు 13(మనం న్యూస్) :** దమ్మపేట మండల కేంద్రంలో నీ హై స్కూల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎస్సి హెల్త్ కేర్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంపూర్ణ ఆరోగ్య పరీక్షల కేంద్రాన్ని ఎమ్మెల్యే మెచ్చా నా గే శ్ వ ర రా వ్ ు ప్రారంభించారు. అనంతరం వివరాల అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే హెల్త్ పరీక్ష చేయించుకున్నారు .సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం దమ్మపేట మండలంలో సుమారు 3542 మంది గుర్తింపు కలిగిన కార్మికులు ఉన్నారని.. దమ్మపేట టౌన్ పరిధిలో సుమారు 600 మంది ఉన్నారని వారందరికీ ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఏమైనా జబ్బు ఉన్నట్లైతే వెంటనే వైద్యం చేయిస్తానని సిబ్బంది తెలిపారు. అలాగే కొత్తగా ఇచే కార్డునీ అందజేసారు.

తదనంతరం దమ్మపేట మండల కేంద్రంలో ఉన్న ఖబరస్తాన్ కి ప్రహరీ గోడ నిర్మించాలని ముస్లింలు గతంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా ఏర్పాటు చేస్తాననీ హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం 5లక్షలతో ఖబరస్తాన్ వద్ద ప్రహరీ గోడ మంజూరు చేసి ఆదివారం నిర్మాణ పనులను ప్రారంభించారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రహరీ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే గారికి ముస్లింలు కృతజ్ఞతలు తెలుపుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డకుల రాజేశ్వరరావు,ఎంపీపీ సోయం ప్రసాద్,కో ఆప్షన్ సభ్యులు బుడే,సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ దారా యుగంధర్,టౌన్ అధ్యక్షులు యార్లగడ్డ బాబు, పగడాల రాంబాబు, జిన్నా, ,ఆళ్ళ జంగం,ప్రసాద్, కొర్శ వెంకటేష్,ముత్తేశ్వరరావు,స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# రోటరీ సేవలు మరింతగా విస్తరించాలి : సిఐ నాగరాజు రెడ్డి




**దమ్మపేట, ఆగష్టు 13(మనం న్యూస్) :** రాష్ట్రంలోని తెలంగాణ, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో విస్తరించి ఉన్న రోటరీక్లబ్లులు తాము చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిందిగా రెండు రాష్ట్రాల రోటరీ గవర్నర్ డా. బూసిరెడ్డి శంకర్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు రోటరీక్లబ్ అఫ్ రివ్సడ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో రోటరీక్లబ్లు చేసిన సేవలు, పథకాల ప్రచారం చేపట్టడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం సర్కిల్ ఇన్స్పెక్టర్ సి. నాగరాజురెడ్డి గారు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ నాగరాజురెడ్డి మాట్లాడుతూ రోటరీ సేవలు అభినందనీయమని, అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని, మరింతగా విస్తరించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా పాఠశాలల్లో బాలికలకు మరుగుదొడ్లు, త్రాగునీరు, చేతులు శుభ్రపరచుకునే బేషిన్ల ఏర్పాటు, బాలికలకు సైకిళ్ళ పంపిణీతో పాటు రాష్ట్రంలో అనేక చోట్ల డయాలసిస్ సెంటర్లు, వైద్యశిబిరాల నిర్వహణ చేపడుతున్నారని కొనియాడారు. అలాగే రోటరీక్లబ్ల ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. నేరాలను అరికట్టేందుకు, ట్రాఫిక్ నిబంధనలను నియంత్రణకు, మత్తు పదార్థాల నిర్మూలనకు, న్యాయ సేవా సదస్సు తదితర అవగాహనా కార్యక్రమాలను. రోటరీక్లబ్ ద్వారా విస్తృతంగా చేపట్టి సమాజంలోని ముఖ్యంగా యువకులను చైతన్య పరచాలని సిఐ నాగరాజు రెడ్డి పిలుపునిచ్చారు.ఈ ర్యాలీలో రోటరీ సభ్యులు: డా. రమేష్ బాబు, మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూక్యా : శ్రీనివాస్, భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ కామేశ్వరరావు, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కొప్పుల మురళి, కోమటిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, రోటరీ సభ్యులు గంజి సంపత్, మంగళగిరి హనుమంతరావు,గుండె రామారావు, ధారా రాము, వైఎస్ రెడ్డి, దేవంగి రామచంద్రరావు, ఐతంరాజు రమేష్ పాల్గొన్నారు.

# ఎన్నికల సమర శంఖారానికి మహిళా కాంగ్రెస్ కీలకం




**భద్రాచలం, ఆగస్టు 13( మనం న్యూస్):** ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు ముఖ్యఅతిథిగా భద్రాచలం శాసన సభ్యులు పొదెం వీరయ్య సమక్షంలో మహిళా కాంగ్రెస్ సమావేశం జరిగింది .ఈ సమావేశంలో మహిళ డిసిసి ప్రెసిడెంట్ తోట దేవి ప్రసన్న, ఖమ్మం పార్లమెంట్ మహిళ కోఆర్డినేటర్ అమర్జాహా బేగ్ , అసెంబ్లీ మహిళ కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎన్నికలకు మహిళా కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేసే దిశగా పార్లమెంట్, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండలం, గ్రామ బూత్ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన డిక్లరేషన్ను ప్రజల్లోకి తీసుకు వెళ్లే బాధ్యత ఎక్కువ శాతం మహిళా కాంగ్రెస్ పైననే ఉన్నది కాబట్టే 17 పార్లమెంట్ సెక్టర్లకి మహిళా కాంగ్రెస్ కోఆర్డినేటర్స్ ని వేశారు. రేపు జరగబోయే ఎన్నికల సమర శంకరానికి మహిళా కాంగ్రెస్ కీలకం కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ సరెళ్ల నరేష్ గారు,టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాసరావు గారు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతీరాల రవి గారు, భద్రాచలం మహిళ టౌన్ ప్రెసిడెంట్ వసంతాల రాజేశ్వరి, అసెంబ్లీ కోఆర్డినేటర్స్ మహిళా కాంగ్రెస్ పందాల సరిత, పొదిలి జ్యోతి, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి బోడ దివ్య, తదితరులు పాల్గొన్నారు.

# పి.వి.శ్రీనివాస్ కు సిపిఎం ఘన నివాళి

## సంతాపం ప్రకటించిన పలువురు నేతలు



**భద్రాచలం,ఆగస్టు 13 (మనం న్యూస్) :** విద్యార్థి ఉద్యమ మాజీ నేత సిపిఐఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు నవ తెలంగాణ దినపత్రిక మాజీ సి జి ఎం అమరజీవి కామ్రేడ్ పి.వి. శ్రీనివాస్ మృతదేహానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు. మచ్చ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి. అరుణ్ సాగర్ , పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్, మాజీ డిసిసిబి చైర్మన్ ఎలమంచి రవికుమార్, సిపిఎం సీనియర్ నాయకులు జి.ఎస్ శంకర్రావు, నియోజకవర్గ కో కన్వీనర్ కారం పుల్లయ్య, సిపిఐ రాష్ట్ర నాయకులు సింగ్ నరసింహారావు లు మాట్లాడుతూ పివి శ్రీనివాస్ ప్రజా ఉద్యమాల్లో క్రియాశీలకంగా పని చేశారని అన్నారు. భద్రాచలం డివిజన్లో విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించిన పివి శ్రీనివాస్ అంచలంచెలుగా ఎదుగుతూ డివైఎఫ్ఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శిగా, సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యునిగా, నవతెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ గా పనిచేశారని అన్నారు. పీవీ శ్రీనివాస్ సతీమణి జ్యోతి ఉపాధ్యాయ ఉద్యమంలో పనిచేస్తుందని అన్నారు. పీవీ శ్రీనివాస్ మృతి పార్టీకి తన కుటుంబానికి తీరని లోటని అన్నారు. పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి,బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ,సున్నం గంగా, సరియం కోటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, సంతోష్ కుమార్, నాదెళ్ల లీలావతి, డి లక్ష్మీ, పివి శ్రీనివాస్ అంతిమయాత్రలో పాల్గొని తమ ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబానికి సానుభూతిని తెలియపరిచారు.

**సిపిఎం ఆంధ్ర ప్రదేశ్ కమిటీ సంతాపం.....**

పీవీ మృతికి సిపిఎం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు సంతాపాన్ని కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా పివీ భౌతిక గాయానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం బాల కాశి పూలమాల వేసి నివాళులర్పించారు పివి శ్రీనివాస్ తో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యువజన ఉద్యమంలో కలిసి పనిచేసిన అనుభవాన్ని ఈ సందర్భంగా బాలకాశి గుర్తు చేశారు.

**మాజీ ఎంపీ డాక్టర్ మీడియం బాబురావు సంతాపం**

మాజీ ఎంపీ సిపిఎం రాష్ట్ర నాయకులు డాక్టర్ మిడియం బాబురావు పివి మృతికి తమ సంతాపాన్ని, కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు.

**పీవీకి సిపిఐ సంతాపం.....**

కామ్రేడ్ పి వి శ్రీనివాసరావు మృతదేహానికి సిపిఐ జిల్లా నాయకులు సింగ్ నరసింహారావు పార్టీ భద్రాచలం పట్టణ కార్యదర్శి ఏ .సునీల్ లు పూలమాలవేసి నివాళులు అర్పించారు.

**యుటిఎఫ్ జిల్లా కమిటీ సంతాపం....**

పీవీ శ్రీనివాస్ ఆకస్మిక మృతికి యుటిఎఫ్ జిల్లా కమిటీ తమ సంతాపాన్ని ప్రకటించింది. పి శ్రీనివాస్ మృదేహానికి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చావా రవికుమార్, సీనియర్ నాయకులు పి .లక్ష్మీనారాయణ జిల్లా నాయకులు బండి నరసింహారావు, బి. రాజు, కృష్ణ, విజయ్ ,సంఘం శ్రీనివాస్, రూపా వినయ్, సుభాషిని లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**పి వి కి నివాళులు అర్పించిన బి.ఆర్.ఎస్, కాంగ్రెస్ పార్టీలు...**

కామ్రేడ్ పివి శ్రీనివాస్ మృతదేహానికి టిఆర్ఎస్ పార్టీ నాయకులు మానే రామకృష్ణ, బోధ బోయిన బుచ్చయ్య, అరికల్లా తిరుపతిరావు, శెట్టి కృష్ణమూర్తి, రాంబాబు లలిత తదితరులు పివి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడగం శ్రీనివాస్, యస్. నరేష్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, చిన్ని తదితరులు పివి మృతదేహానికి పూలమాలవేసిన నివాళ్ళు అర్పించారు.

**పట్టణ ప్రముఖులు, ప్రజాసంఘాలు సంతాపం....**

ఐలు జిల్లా అధ్యక్షులు యం.వి. ప్రసాద్ రావు,లైన్స్ క్లబ్ పట్టణ అధ్యక్షులు ఎస్ఎఫ్ఐ మాజీ డివిజన్ కార్యదర్శి, భీమవరపు వెంకటరెడ్డి, పట్టణ ప్రముఖులు లయన్ దేశప్ప, ఆదివాసీ నాయకులు వుబ్బ సత్యం, గొంది బాలయ్య, బాస్ నాయకులు పూనం వీరభద్రం, రవివర్మ, కొండరెడ్ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముర్ల రమేష్, ఎటపాక జడ్పిటిసి ఉబ్బ సుస్మిత, బిజెపి నాయకులు కుంజా ధర్మ రావు, పివి శ్రీనివాస్ రావు కుటుంబ సభ్యులు గుండు శరత్, గుండు ప్రదీప్, విద్యార్థి ఉద్యమ సహచరులు గిరి ప్రసాద్, ప్రతాప్, జగన్,చైతన్య, రామాచారి, మురళి, తదితరులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

**నవతెలంగాణ జిల్లా బృందం నివాళి....**

పివి శ్రీనివాస్ మృతికి నవతెలంగాణ ఉమ్మడి ఖమ్మం జిల్లా బాధ్యులు సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఏం సుబ్బారావు మాట్లాడుతూ ప్రజాశక్తి దినపత్రిక రాష్ట్ర విభజన అనంతరం నవతెలంగాణ గా మార్పు చెందటంలో పీవీ శ్రీనివాస్ కృషి మరువలేనిదని గుర్తు చేశారు. తీసుకున్న పనిని నిబద్ధతతో పూర్తి చేయడంలో పీవీ శ్రీనివాస్ ముందుంటారని అన్నారు. అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా రీజినల్ మేనేజర్ ఎస్ డి జావిద్ మాట్లాడుతూవిద్యార్థి ఉద్యమం నుండి పీవీ శ్రీనివాస్ రాజీలేని పోరాట నిర్వహించారని అన్నారు. నవతెలంగాణ పత్రిక అభివృద్ధి చెందటంలో పీవీ కృషి మరువలేనిదన్నారు. నవ తెలంగాణ బాధ్యులు పారిల్లి సంతోష్ కుమార్, కొత్తగూడెం డివిజన్ ఇంచార్జి నందిపాటి రమేష్ టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పూదట సూరిబాబు, విలేఖర్లు దారిశెట్టి సతీష్ బాబు ఎస్ వెంకటేశ్వర్లు నవతెలంగాణ రాష్ట్ర మాజీ బుక్ హౌస్ బాధ్యులు కోయా చంద్రమోహన్, జయంతి మాధవి పివి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి నియామకం

**బూర్గంపహాడ్, ఆగస్టు 13 (మనం న్యూస్):** పినపాక నియోజకవర్గం యువజన నియోజకవర్గానికి సంబంధించి కొంతమంది నాయకులు తెలిసో తెలియకో యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ పదవులు ఉండవని, లేవని సోషల్ మీడియా వేదిక ద్వారా కొంత తప్పుడు ప్రచారం చేస్తున్నారని బూర్గంపహాడ్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మేధావులైన విద్యావంతులైన యువజన నాయకులారా ఈ నెల 12 నుండి పినపాక నియోజకవర్గం ఇంచార్జిగా ధనసరి సూర్య ని తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి నియమించినట్లు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పోతిరెడ్డి శ్రీనివాస రెడ్డి తెలిపారు. యువజన కాంగ్రెస్ పై తప్పుడు ప్రచారాలు చేస్తే వారిపై కఠిన చర్యలు చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మానవత్వం చాటుకున్న జడ్పిటిసి తనయుడు



**దమ్మపేట, ఆగష్టు 13(మనం న్యూస్) :** దమ్మపేట జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు తనయుడు యంగ్ లీడర్ పైడి సాయి మానవత్వం చాటుకున్నారు. మండలంలోని లంకాలపల్లి గ్రామం వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వస్తున్న జడ్పిటిసి తనయుడు పైడి సాయి గమనించి వెంటనే క్షతగాత్రుడుని దగ్గరలోని ఓ ప్రైవేట్ వైద్యుడు దగ్గరికి తీసుకువెళ్లి ప్రాథమిక చికిత్స చేయించి, అనంతరం మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్ సహాయంతో సత్తుపల్లి తరలించారు. ప్రమాదం జరిగిన వ్యక్తికి వెంటనే వైద్యం చేయించిన పైడి సాయికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘోర రోడ్డు ప్రమాదం : ఒకరి దుర్మరణం



**బూర్గంపహాడ్, ఆగస్టు 13 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామంలో ఐటిసి బిపిఎల్ ఫ్యాక్టరీ సమీపంలో ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బైక్ మీద వెళ్తున్న సారపాక గాంధీ నగర్ కు చెందిన భూక్యా జవహర్ లాల్ ని వెనక నుండి కార్ ఢీకొట్టడం తో అక్కడి కి అక్కడే దుర్మరణం చెందారు.

# ఘనంగా ముత్యాలమ్మ బోనాలు



**ఆళ్లపల్లి, ఆగస్టు13 (మనం న్యూస్):** మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో ముత్యాలమ్మ బోనాలను ఆదివారం గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళ మనులు ముత్యాలమ్మకు భక్తిశ్రద్ధలతో పరిగడుపున బోనం వండి డప్పుల సప్పులతో ఊరేగింపుగా ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకొని ముత్యాలమ్మ తల్లికి బోనలు సమర్పించరు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్వేషాలు రెచ్చగొట్టి మారణ హోమాన్ని సృష్టిస్తున్న మోడీ

## పిడిఎస్‌యు రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు ప్రారంభం

## సి.పి.ఐ. ఎం.ఎల్ ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం. హన్మేష్

**ఇల్లందు, ఆగస్టు 13 (మనం న్యూస్) :** ఇల్లందు ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో ఆదివారం పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు రెండవ రోజు పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం హనుమేష్ అధ్యక్షతన అస్తిత్వ ఉద్యమాలు –శాస్త్రీయత అనే అంశంపై పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి స్వాతి నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో ఎలాగైనా మళ్లీఅధికార పీఠాన్ని దక్కించుకోవాలన్న కుట్రబుద్ధితో దేశ ప్రజల మధ్య కుల, మత, జాతి, విద్వేషాలు రెచ్చగొట్టి దేశాన్ని మారణ హోమంలా మార్చుతున్నారని, బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కుట్రల్ని, కూయుక్తులను విద్యార్థి ,యువత, ప్రగతిశీల శక్తులు, దేశ ప్రజలంతా ఐక్యంగా అడ్డుకొని తిప్పికొట్టాలని సిపిఐ ఎం.ఎల్ ప్రజాపంథా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.హన్మేష్ పిలుపునిచ్చారు ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఎల్. పద్మ జాతీయ పరిస్థితులు 'అనేక్లాస్ ను ఎస్. అనిల్పి డి ఎస్ యు. ఉపాధ్యక్షులు ) అధ్యక్షత ను బోధిస్తూ దేశంలో మోడీ అధికారం లోకి వచ్చిన తర్వాత దళిత, గిరిజన ,ఆదివాసి, ముస్లిం, మైనారిటీలపై రోజురోజుకు కుల, మతాల పేరిట దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయని, దేశం పట్ల, ప్రజల పట్ల, స్త్రీల పట్ల ఏమాత్రం గౌరవం ఉన్న నైతిక బాధ్యత వహిస్తూ మోడీ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పి.వై.ఎల్.




తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్. ప్రదీప్ 'పి.డి.ఎస్.యు. చరిత్ర' అనే క్లాస్ ను భాస్కర్ పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు) అధ్యక్షత న బోధిస్తూ 1970 దశకం లోనే దేశంలో విద్యాసంస్థల్లో పెట్రేగి పోతున్న హిందూ మతోన్మాదాన్ని అడ్డుకొని సింహ స్వప్నంలా మారి, ప్రగతిశీల ఉద్యమ నిర్మాణానికి పునాది రాయిగా నిలిచాడని గుర్తు చేశారు. విద్యార్థులు జార్జిరెడ్డి స్పూర్తితో ప్రగతిశీల ఉద్యమాల్లో క్రియాశీలక భాగస్వాములై శాస్త్రీయ విద్యను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపాటీ పృథ్వీ, నరేందర్, భాస్కర్, ఎస్. అనిల్, సహాయ కార్యదర్శులు బి. నరసింహారావు, కే.సంధ్య, స్వాతి, సాయి, రాష్ట్ర నాయకులు నరేందర్, వెంకటేష్, నరేష్, సుమంత్,హలీం పాషా, తిరుపతి, దీపిక, పవిత్ర , గణేష్, అషూర్, అనిల్ ,నవీన్,కావ్య,సీతారాం ,అజయ్ పాల్గొన్నారు.

# ఉమ్మడి పౌరస్మృతి దేశ సమైక్యతకు ప్రమాదకరం

## – మణిపూర్లో హింసాకాండను పరోక్షంగా ప్రోత్సహిస్తున్న బీజేపి సర్కార్

## – ఉద్యోగ, కార్మికుల ఆందోళనలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి

## –సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 13 (మనంప్రతినిధి) :** కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న ఉమ్మడి పౌరస్మృతి దేశ సమైక్యతకు ప్రమాదకరమని, అనేక జాతులు, అనేక భాషలతో కూడిన సమాహారమైన దేశంలో ఉమ్మడి పౌరస్మృతి రాజ్యాంగానికి వ్యతిరేకమని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ భద్రాది జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో ఆదివారం జరిగిన పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి జనరలాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిదిగా హాజరై మాట్లాడారు. ఓటు బ్యాంకు రాజకీయాలకోసం ప్రజల మధ్య విద్వేశాలను రెచ్చగొట్టి బిజెపి ఓట్లు దండుకునేందుకు యుసిసిని ఉపయోగించుకుంటోందని, ఇది ప్రజల మధ్య చిచ్చుపెటేటందుకే తప్ప హిందువులకు, గిరిజనులకు, ఆదివాసీలకు, మైనార్టీలకు ఎవరికి మేలు జరగదన్నారు. మణిపూర్లో రెండు నెలలుగా గిరిజన తెగకు చెందిన మహిళలపై అత్యాచారాలు, హత్యలు, హింసాత్మక సంఘటరలు జరుగుతున్నా మోడీకీ, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బిరెన్ సింగ్లు పట్టించుకోకుండా ప్రోత్సహిస్తున్నారన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పోరేట్ శక్తులకు అమ్మివేస్తున్నారని, ఆదాని, అంబానీ లాంటి వ్యక్తుల ఆస్తులను రెట్టింపుచేసే పనిలో మోడీ నిమగ్నమయ్యాడని విమర్శించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా మాట్లాడుతూ విభజన హామీలు అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్రానికి అడుగడుగునా అన్యాయం చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని తెలంగాణలో కాలుమోపనివ్వమని స్పష్టం చేశారు. న్యాయమైన




డిమాండ్ల పరిష్కారం కోసం రెండో ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బంది, మిడ్డేమీల్స్ కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికులతోపాటు ఇతర స్కీమ్ సిబ్బంది ఆందోళనల బాట పట్టారని, వీరి న్యాయమైన డిమాండ్లపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. వేముల వెంకటేశ్వర్లు అధ్యతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నర్సయ్య, ముత్యాల విశ్వనాథం, దుర్గరాశి వెంకటేశ్వర్లు, వై.శ్రీనివాసరెడ్డి, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వట్టికొండ మల్లికార్జునావు, వి.పూర్ణచంద్రావు, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, జి.వీరస్వామి, వంగా వెంకట్, గెద్దాడు నగేష్, దీటి లక్ష్మిపతి, ఉప్పుశెట్టి రాహుల్, వి.పద్మజ, సంపూర్ణ, పోలమూరి శ్రీనివాస్, గుండాల నాగరాజు, మాచర్ల శ్రీనివాస్, జర్పుల ఉపేందర్, నూనావత్ గోవిందు, మునిగడప పద్మ, పి.సత్యనారాయణచారి, గుగులోత్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఛలో ఇందిరాపార్క్ పోస్టర్ ఆవిష్కరణ

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 13 (మనంప్రతినిధి)** రుద్రంపూర్ తెలంగాణా ఉద్యమ స్ఫూర్తి ప్రాంగణం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టియుఎఫ్) ఆధ్వర్యంలో ఆగస్టు 20 న హైదరాబాద్ ఇందిరాపార్క్ నందు నిర్వహించతలపెట్టిన ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ ఎండి మంజూర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సర్వం కోల్పోయిన ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవడం లో విఫలమైందని అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న ముఖ్యమంత్రి ఉద్యమకారులను విస్మరించడం భావ్యంకాదని ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఉద్యమకారులను అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ నెల 20 వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ లో జరగబోయే ఉద్యమకారుల



ఆత్మగౌరవ సదస్సుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ఉద్యమకారులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గూడెల్లి యాకయ్య , తెలంగాణ క్రాంతి,శ్రీకాంత్, ఐలయ్య,లిక్కి చంద్రశేఖర్, జలీల్, మైల మురళి, యూసుఫ్, రామచందర్,రాష్ట్ర నాయకులు శ్రవణబోయిన నర్సయ్య, శ్రీపాద సత్యనారాయణ,బొల్లం భాస్కర్, సూరిబాబు, మురళీకృష్ణ, షేక్ జాని,ఇమామ్,కట్టా ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా బోనాల వేడుకలు....

**కరకగూడెం, ఆగస్టు 13 (మనం న్యూస్):** కరకగూడెం మండల వ్యాప్తంగా బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. సద్ది పోనంత తయారు చేసి డప్పు వాయిద్యాలతో బోనం నెత్తిన పెట్టి ఊరేగింపుగా బయలుదేరి అమ్మవార్లకు సమర్పించి తమ



మొక్కలు తీర్చుకున్నారు. పాడిపంటలు పశు సంపద ఆయురారోగ్యాలతో ప్రసాదించమని తల్లిని వేడుకున్నారు. చిన్నపిల్లలు కోలాహలంగా ముత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ తల్లికి తమ బోనం సమర్పించారు. 16 గ్రామపంచాయతీలలో అంగరంగ వైభవంగా బోనాల వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 16 గ్రామ పంచాయతీల ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు యువకులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 13 (మనంప్రతినిధి):** బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాష్ పిలుపుమేరకు ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ (చిన్ని) సూచన మేరకు ఆజాది కా అమృతోత్సవంలో హర్ ఘర్ తిరంగ నినాదంతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా



పార్టీ బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు జోగు ప్రదీప్, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ అగర్వాల్, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు రవీందర్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు హరిహరన్ యాదవ్, విజయ్, కిరణ్, రాహుల్, రాజా, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకురాలు బానోత్ విజయ లక్ష్మి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**ఇల్లందు ఆగస్టు 13 (మనం న్యూస్) :** ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు బానోత్ విజయలక్ష్మి ఆదివారం కొత్తపేట గాంధీ నగర్ నుండి బయ్యారం మండలం హెడ్ క్వార్టర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు, భారీ బైక్ ర్యాలీ తోపాటు కారు ర్యాలీలో ఇల్లందు నియోజకవర్గ నాయకురాలు బానోత్



విజయలక్ష్మి బానోత్ కిషన్ నాయక్ ప్రముఖ వైద్యురాలు డాక్టర్ బిందుపల్లవి సారథ్యం వహించారు. వందల బైకులు, కార్లు భారీగా తరలి వచ్చిన జనంతో ర్యాలీని నిర్వహించారు. ర్యాలీ నిర్వహించిన అనంతరం బానోత్ విజయలక్ష్మి మాట్లాడుతూ రాహుల్ గాంధీ. గాంధీ కుటుంబ వారసులు, వారి కుటుంబం దేశం కోసం ప్రాణాల త్యాగం చేశారు, అటువంటి వారి కుటుంబం పైన బీజేపీ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా సుప్రీంకోర్టు చివరికి న్యాయమే తీర్పునిచ్చిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు, ఈ ర్యాలీలో గులోత్ లక్ష్మనాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు రాజేష్, రామకృష్ణ రెడ్డి, ఇతరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే కేసీఆర్ స్వప్నం

## ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి

**ఇల్లందు, ఆగస్టు 13 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణం పదవ వార్డు జెకె కాలనీ నందు ఎన్నో సంవత్సరాలుగా నీరు లేక ఇబ్బంది పడుతున్న వార్డు ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నల్ల కలెక్షన్లు ఇచ్చి వారికి నీళ్లు వస్తున్న సందర్భంగా ఇల్లందు



మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు అక్కడికి వెళ్లి ప్రజలతో ఆనందం పంచుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వప్నం ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడం. ఒకనాడు గోదావరి నీళ్లు తాగాలంటే భద్రాచలం రాముల వారి దగ్గరికి వెళ్లి రావాలి. నేడు అదే గోదారి నీళ్లు మన ఇంటికే వస్తున్నాయంటే కేసీఆర్ కృషి ఫలితమేనన్నారు. ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ సూచనలతో ఇల్లందు పట్టణంలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నల్ల కలెక్షన్లు ఇస్తున్నామని తెలిపారు. అనంతరం వార్డు ప్రజలు మాట్లాడుతూ నీటి సమస్యను పరిష్కరించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ కి ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్ రావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ బారాస నాయకులు వసంత్, పోశం, వార్డు కమిటీ సభ్యులు అంజి బాబు, యువజన పట్టణ అధ్యక్షులు మెరుగు కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

**అబద్ధాలు, మోసాలతో కెసిఆర్ ప్రజలను మోసగిస్తుండు**
**పదేళ్లలో భద్రాద్రి కి రూపాయైనా నిధులు విడుదల చేశారా**
**ఏ మొహం పెట్టుకొని ప్రజలను ఓటు అడుగుతారు**
**భద్రాచలం ఎమ్మెల్యే పోదేం వీరయ్య**



**భద్రాచలం, జూలై (25 మనం న్యూస్):** దక్షిణ అయోధ్యగా పిలవబడే భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారు కొలువైన పుణ్యక్షేత్రం. భారతదేశ వ్యాప్తంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎంతో ఘన కీర్తి కలిగిన భద్రాచలం నేడు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వలన రామాలయం తో పాటు పట్టణం కూడా తన అస్తిత్వాన్ని కోల్పోతుంది. భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యుడు కాంగ్రెస్ పార్టీ వ్యక్తి కావటమే శాపమా... లేదా తెలంగాణ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావు మనసులో మరేదైనా ఆలోచన ఉందా ..? భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధిపై ఎమ్మెల్యే పొదేం వీరయ్య ను మనం ఇంటర్వ్యూ చేసింది .ఆ వివరాలు.

**మనం: ఎమ్మెల్యేగా ఈ ఐదు సంవత్సరాలలో సంతృప్తిగా ఉన్నారా..**

**ఎమ్మెల్యే పొదేం :** అసలు సంతృప్తి లేదు. 2019లో ఎన్నికలు కొన్ని రోజులు ఉన్నాయి అనగా అధిష్టానం నన్ను భద్రాచలం నుంచి పోటీ చేయమని బి ఫాం ఇచ్చింది. నేను నియోజకవర్గ అభివృద్ధి చేస్తానని ప్రజలు గెలిపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష ఎమ్మెల్యే అని ఒకే కారణంతో ఒక్క రూపాయి నిధులు కూడా మంజూరు చేయలేదు. ప్రజలు నాపై నమ్మకాన్ని చూపించిన, రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపిస్తుంది.2024 ఎన్నికల్లో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుడు నియోజకవర్గాన్ని ప్రజలు ఆశించిన దానికంటే ఎక్కువ అభివృద్ధి చేస్తాను.

**మనం: పట్టణ ప్రజలకు రూలు 500 కే ట్రక్కు ఇసుక అందుబాటులోకి తెస్తానన్న హామీ అమలు కాలేదని విమర్శ?**

**ఎమ్మెల్యే పొదేం :** గెలిచిన వెంటనే అప్పటి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి 500 రూపాయలకే ట్రక్కు ఇసుక పట్టణ ప్రజలకు ఇచ్చేందుకు అన్ని ప్రయత్నాలు చేసి ప్రారంభించే సమయంలో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు వస్తుందని ఆ ప్రయత్నాకి ఆటంకం కలిగించారు. మంత్రి దృష్టికి తీసుకెళ్లి కలెక్టర్ పై ఒత్తిడి తీసుకొచ్చి ప్రజలకు ఇసుక అందుబాటులోకి రాకుండా చేశారు.

**మనం :డబుల్ బెడ్ రూమ్ లు ఎస్టిలకే అని ఆర్డీవో అన్నారు. ఇప్పుడు పట్టణంలోని ముంపు వాసులకు ఎలా కేటాయిస్తారు...**

**ఎమ్మెల్యే పొదేం :** డబుల్ బెడ్ రూమ్ లు సొంతగూడు లేని వారికి, వికలాంగులకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్, మంత్రి దృష్టికి అనేకసార్లు తీసుకువెళ్లడం జరిగింది. ఎస్టీలతోపాటు పేద గిరినేతరలకు కూడా ఇవ్వాలని సిఫార్సు చేయటం జరిగింది. మంత్రి అనాలోచిత నిర్ణయం వల్ల గోదావరి ముంపు వాసులకు కేటాయించాలని, అధికారులను ఆదేశించటం విడ్డూరంగా ఉందని అన్నారు.కొత్త కాలనీ,అయ్యప్ప కాలనీ,చప్టా దిగువా,సుభాష్ నగర్ కాలనీ, ముదిరాజ్ బజార్, సిల్క్ నగర్ వాసులకు పట్టణంలో 1000 కోట్లతో పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ కాలనీ కట్టిస్తా అని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చి సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు పునాది కూడా తీయలేదని అన్నారు. ముంపు కాలనీలకు 2013 భూ చట్ట ప్రకారం పరిహారం చెల్లించి,డబుల్ బెడ్ రూమ్ లు కట్టించి ఇవ్వాలి. ముంపు కాలనీ వాస్తులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది.

**మనం : ములుగు అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.**

**ఎమ్మెల్యే పొదేం :** అదంతా ప్రతిపక్షాల కుట్ర, ఎన్నికలకు కొన్ని రోజులు ఉందనగా అధిష్టానం నన్ను భద్రాచలం నుంచి పోటీ చేయమని బి ఫామ్ ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ పై ఉన్న నమ్మకంతో ప్రజలు నన్ను గెలిపించారు. ఇప్పుడు నాపై కూడా ప్రజలకు నమ్మకం కలిగేలా వారి కష్టసుఖాల్లో వారికి ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ ఈ ఐదేళ్లు ప్రజలతోనే ఉన్నాను. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థిగాని నేనే పోటీ చేస్తున్న. నేను స్థానిక ఎమ్మెల్యే ని, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని, ఏఐసీసీ సభ్యుడు ని, భద్రాచలం నియోజకవర్గం ప్రజలు నా పట్ల సానుకూలంగానే ఉన్నారు.

**మనం :2024 లో మీరు గెలిచిన, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకపోతే పరిస్థితి ఏమిటి...?**

**ఎమ్మెల్యే పొదేం :** తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియాగాంధీ. ఉద్యమకారుడు తెలంగాణ కోసం కొట్లాడిన వ్యక్తి అని టిఆర్ఎస్ గెలిపిస్తే ముఖ్యమంత్రి కే .చంద్రశేఖర్ కుటుంబం అభివృద్ధి చెందింది.రాష్ట్రం కాదు , రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం.

**మనం :విలీన 5 పంచాయతీల పై మీ పార్టీ వైఖరి ఏమిటి..?**

**ఎమ్మెల్యే పొదేం :** ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లో విలీనమైన ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపాలని, అనేక దపాలుగా ధర్నాలు, రాస్తారోకులు చేయడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్,గవర్నర్ తమిళిసై దృష్టికి సమస్యను తీసుకు వెళ్ళటం జరిగింది. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం.నాకు మంత్రి పదవి వచ్చే అవకాశం ఉంది. ముందు మెజార్టీ విలీన ఐదు పంచాయతీల సమస్యను పరిష్కరిస్తా...

# గృహలక్ష్మి దరఖాస్తులకు మూడు రోజులా...

మొదటి పేజీ తరువాయి)

పొంగులేటిని సత్కరించారు. ఆయన రాక తమకెంతో సంతోషమని ఆ ప్రాంత వాసులు పేర్కొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి చేరిన ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వస్తుందని వచ్చిన వెంటనే రూ.5లక్షలతో ఇళ్లు లేని ప్రతి పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించి ఇస్తామన్నారు. వంటగ్యాస్ రూ.500కే ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రతి జిల్లా కేంద్రంలో విద్యార్థులకు ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయిస్తామన్నారు. రైతన్నలకు రుణమాఫీ బీఆర్ఎస్ చేసినా చేయకపోయినా రాబోయే తమ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఖచ్చితంగా రూ. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. వృద్ధులకు కూడా ఆసరా కింద నాలుగు వేల రూపాయాలను అందిస్తామని పేర్కొన్నారు. మాయల పకీరు మాటలకు కాలం చెల్లే రోజులు వచ్చాయన్నారు. భద్రాచల రామున్నే మోసం చేసిన ఘనుడు కేసీఆర్ అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పొంగులేటితో పాటు పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, రామసహాయం మాధవి రెడ్డి, రాష్ట్ర నాయకులు రాయల నాగేశ్వరరావు, రాం రెడ్డి చరణ్ రెడ్డి, ఐ ఎన్ టీ యూ సీ జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, బెల్లం శ్రీను, కళ్లెం వెంకట రెడ్డి, వెంకట నారాయణ తదితరులు ఉన్నారు.

# చేతి వృత్తులకు బీసీ బంధు చేయూత

మొదటి పేజీ తరువాయి)

కోసం ప్రభుత్వం చేపట్టిన బీసీ బందు పథకం బిసిల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. తొలి విడతలో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గంలో 300 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. కుల వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నవారి అభివృద్ధికి ఇదొక మంచి పదకమని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులకు విడతలవారీగా పథకం అమలు జరుగుతుందని చెప్పారు. ఎంపిక కాబడిన లబ్ధిదారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పథకంలో చెక్కులు అందుకున్న లబ్ధిదారులు కులవృత్తులు ప్రారంభించాలని చెప్పారు. అనంతరం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, జిల్లా జడ్పీ వైస్ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీలు బాదవత్ శాంతి, భుక్యా విజయలక్ష్మి, భుక్యా సోనా, బీసీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు, మున్సిపల్ కమిషనర్ రఘు, ఎంపిడిఓలు, ఎంపిఓ లు, మార్కెట్ కమిటీ చైర్మన్ బుక్య రాంబాబు, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, కౌన్సిలర్, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, మండల పార్టీ అధ్యక్షులు కోట్టి వెంకటేశ్వర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంఎ రజాక్, కొత్వాల సత్యం, బీమా శ్రీధర, యూసుఫ్, కంభంపాటి దుర్గాప్రసాద్, సుందర్ రాజ్, కెకె శ్రీను, బ్యాండ్ దుర్గ, కాసుల సాయి, దిశా కమిటీ సభ్యుడు పరంజ్యోతి రావు, పూర్ణ, నిమ్మల రాజు, లక్ష్మణ్ నాయక్, రాశేపల్లి ప్రసాద్, బోడ గణేష్, అచ్చ నాగరాజు, పిల్లి కుమార్, మున్నా, పోస్ట్ ఆఫీస్ కిరణ్, దాము, 22వ వార్డు యాకూబ్, కరుణాకర్, శివ, విజయ్, మరియు స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, బీసీ బందు లబ్ధిదారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

# ఖమ్మం నగరంలో పొంగులేటి పర్యటన

**ఖమ్మం, ఆగ ష్టు 13(మనం న్యూస్):** : తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్, ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం నగరంలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా జహీర్ పురలో మాజీ రాజ్యసభ సభ్యులు యలమంచిలి రాధాకృష్ణమూర్తి భార్య ఇటీవల చనిపోగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. రేవతిసెంటర్ లో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన వికలాంగుల సంఘం నాయకుడు నాగరాజును పరామర్శించి ఓదార్చారు. పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన రిటైర్డ్ టీచర్ల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. బాలపేట తండాలో జరిగిన తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్నారు. లంబాడీ సోదరసోదరీమణులతో కలిసి లంబాడీల సంప్రదాయ నృత్యం చేశారు. అదేవిధంగా మామిళ్లగూడెం, టేకులపల్లి, గోపాలపురం, గొల్లగూడెం ప్రాంతాల్లో జరిగిన పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, గుమ్మా రోశయ్య, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, దొడ్డా నగేష్ యాదవ్,



మలీదు జగన్, మాజీ కార్పొరేటర్ నాగండ్ల దీపక్ చౌదరి, చావా శివరామకృష్ణ, మియాభాయ్, మైనారిటీ నాయకులు ఇమామ్ భాయ్, ఎస్.కె. కరీం, దుంపల రవి, చింతమళ్ల గురుమూర్తి, తోట ప్రసాద్, అజ్మీరా అశోక్ నాయక్, స్వరూపరాణి, డీవీఎల్, వల్లెపు ఉపేందర్, యువనేత గోపి, ఉత్తేజ్, కాంపాటి వెంకన్న, కొడాలి గోవిందరావు, గుడిపూడి రజనీకాంత్ ఉన్నారు.

# బిఎస్పిలో చేరిన తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్తి రాజు



**ఇల్లందు, ఆగస్టు 13 (మనం న్యూస్):** బీఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఇర్ప రవికుమార్ ఆధ్వర్యంలో బహుజన సమాజ్ పార్టీలో తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్తి రాజు చేరారు. పార్టీ కండువా కప్పి బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ చౌహన్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముక్తిరాజు మాట్లాడుతూ బహుజన సిద్ధాంతము నచ్చి ఈ పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. బడుగు బలహీన వర్గాలు దేశ జనాభాలో 88% పైచిలుకు ఉన్నా కూడా రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారు. వీరు రాజ్యాధికారంలో రావాలంటే బహుజన సమాజ్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో ఈసారి నీలి జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిల్లా నాయకులు రఘు, ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ బాదావత్ ప్రతాప్ నియోజకవర్గ నాయకులు అల్లం కోటి, రాజేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

**తొర్రూర్, ఆగస్టు 13 (మనం న్యూస్):** ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఆదివారం తొర్రూర్ లో బిజెపి ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో తిరంగా ర్యాలీ నిర్వహించారు. స్థానిక పాలకేంద్రం నుండి దుబ్బతండా వరకు, అక్కడ నుంచి అన్నారం రోడ్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య, లేగా రాం మోహన్ రెడ్డి సంయుక్తంగా మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగ ఫలితమే నేటి స్వాతంత్ర్యం అని తెలిపారు. వారి ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75 సం'లు పూర్తయిన సందర్భంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవాల పేరుతో ప్రధాని నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో, విద్యార్థుల్లో,యువతలో దేశభక్తిని మరోసారి తట్టిలేపుతున్నారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఈ రోజు దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో జాతీయ జెండా లు చేతబట్టి తిరంగా ర్యాలీ లు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది అని తెలిపారు. జాతీయతా,జాతి సమగ్రత కోసం మోడీ రాజీలేని పోరాటం అహర్నిశలు దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుండే విధంగా కృషి చేస్తున్నారు అని తెలిపారు.ప్రతీ



ఒక్కరూ తమ ఇంటి పై జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, తొర్రూరు అర్బన్ ,రూరల్ రాయపర్తి మండలాల అధ్యక్షులు పల్లె కుమార్, బొచ్చు సురేష్,వడ్లకొండ రవి, జిల్లా కార్యదర్శులు పరుపాటి రాం మోహన్ రెడ్డి,రచ్చ కుమార్,మోడపల్లి సోమన్న,15వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్,బొమ్మనబోయిన కుమార్, పైండ్ల రాజేష్, రాయపురం రాజకుమార్, కాగు నవీన్,జలగం రవి, విజయ్ కుమార్, వినయ్ శర్మ, సాయిని రవి, పప్పొట్టి సంతోష్, కుమ్మరి కుంట్ల శివ, సురేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు

# కళాకారులకు డప్పులు పంపిణీ

**దంతాలపల్లి, ఆగస్టు 13(మనం న్యూస్):** మండలం కుమ్మరికుంట్ల గ్రామంలో ముత్యాలమ్మ బోనాల పండుగ సందర్భంగా గ్రామానికి పది డప్పులు ముప్పై టీ షర్ట్స్ గ్రామంలోని డప్పు కళాకారులకు బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దిరాల వీరాస్వామి బహూకరించారు. ఈ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ధర్మారపు వేణు ముఖ్య అతిధిగా పాల్గొని పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డప్పు కళ గొప్పదని అన్నారు కళాకారులను ప్రోత్సహించడం సంతోష కరం అని అన్నారు , ఈ కార్యక్రమంలో కుమ్మరికుంట్ల ఎంపీటీసీ సభ్యుడు దుబాకుల వెంకన్న,గ్రామ పార్టీ అధ్యక్షులు తండా రాములు,ఉప సర్పంచ్



శ్రీమతి చామకూరి సత్తమ్మ,పార్టీ మండల నాయకులు పులుసు చంద్రమౌళి, మంగి రామూర్తి, వార్డ్ సభ్యులు చామకూరి రాజయ్య, గంధసిరి వెంకన్న, నాయకులు చిల్లా వీరన్న, తాటిమల్ల అనంత రావు, కోడి వెంకన్న, మద్దిరాల రమేష్, మద్దిరాల ఉపేందర్, ముక్కెర ఉమేష్, కామ పరమేష్, బొల్లం రాజు, పత్తి పుల్లయ్య, కొమ్ము వెంకన్న, బొల్లం బిక్షంలతో పాటు వంద మంది కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

# పాడె మోసిన ఎమ్మెల్యే శంకర్ నాయక్

**గూడూరు, ఆగస్టు 13(మనం న్యూస్):** మండలంలోని తీగలవేణి గ్రామానికి చెందిన ధారవత్ సోమ్లా నాయక్ అనారోగ్యంతో మృతి చెందారు. పార్థివ దేహానికి మహబూబాబాద్ శాసన సభ్యులుబానోత్ శంకర్ నాయక్ పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొని పాడే మోసారు.. అనంతరం సీతనాగారం,



కొమ్ముల వంచ గ్రామాలలో అనారోగ్యంతో చెన్న వెంకటలక్ష్మీ, బాకీ గోవర్ధన్, నెల్లూరు ముత్తమ్మ మృతి చెందగా ఆదివారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. 5,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్ కృష్ణ రెడ్డి, నర్సింహ నాయక్, మన్మోహన్ రెడ్డి, శోభన్ రెడ్డి, మోహన్ రెడ్డి, యస్పాల్ , రమేష్, రవి, మంగిలాల్, భారాస నాయకులు తదితరులు ఉన్నారు.

# లక్ష్మీ థియేటర్ లో 14 నుండి గాంధీ సినిమా ప్రదర్శన

**మహబూబాబాద్, ఆగస్టు 13(మనం ప్రతినిధి):** ఈ నెల 14 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు సినిమా థియేటర్ లో జాతిపిత మహాత్మాగాంధీ చలన చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శిస్తున్నందున విద్యార్థులు తప్పనిసరిగా తిలకించాలనిజిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. భారత స్వతంత్ర దినోత్సవాల సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం పోరాడిన జాతిపిత మహాత్మాగాంధీ జీవిత చరిత్రను తెలియజేసే గాంధీ చిత్రాన్ని కేవలం విద్యార్థులకు మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులు సాధారణ ప్రజలు కూడా వీక్షించే విధంగా సినిమా థియేటర్ లో ప్రదర్శిస్తున్నాందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ నెల 14 వ తేదీన ఉదయం 8 నుండి 11.30 గంటల వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందన్నారు. 15 వ తేదీన ఇండిపెండెన్స్ డే సందర్భంగా 20 వ తేదీన ఆదివారం కారణంగా చిత్ర ప్రదర్శన ఉండదన్నారు.16 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు ప్రదర్శించడం జరుగుతుందన్నారు.

# ముత్యాలమ్మకు మొక్కు చెల్లించుకున్న ఎంపీపీ

**దంతాలపల్లి, ఆగస్టు 13(మనం న్యూస్):** మండలం వేములపల్లి గ్రామంలో,ఆదివారం పజలు గణంగా పండండగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ తల్లికి ఎంపీపీ ఒల్గాద్రి ఉమా మల్లారెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం లోని ప్రజలు అందరు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి ప్రజాప్రతినిధులు భారత రాష్ట్ర సమితి నాయకులు గణేష్,ఉప్పలయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా తీజ్ నిమజ్జనం

**బంజారుల బతుకమ్మే తీజ్.. పెళ్లి కాని గిరిజన యువతుల ప్రత్యేకమైన వేడుక**

**బయ్యారం, ఆగస్టు 13(మనం న్యూస్) :** ప్రతి ఏటా ఆగస్టులో తెలంగాణలోని లంబాడీలు, బంజారాల సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే తీజ్ పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఇదొక ప్రకృతి పండుగ తొలకరి చినుకుల మధ్య జరిగే అపురూప పండుగగా తీజ్ను అభివర్ణిస్తారు. తీజ్ కాగా బంజారుల బతుకమ్మ పండుగగా తీజ్ను పిలుస్తారు.

**తీజ్ అంటే...**

బంజారాలకు ఏడుగురు దేవతలున్నారు. వారు తీజ్ బంజార, హింగళ, మేరామ, తోల్జా, ద్వాలంగన్, కేంకాలి, మసూరి. కన్నె పిల్లలు ప్రధానంగా పెద్దల ఆశీస్సులతో జరుపుకునే పండుగ తీజ్. పెళ్లీడు అమ్మాయిల నాయకత్వంలో మిగతా అమ్మాయిలు కలిసి భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. తీజ్ దేవత పంటలను, ప్రకృతిని కాపాడుతుందని గిరిజనుల విశ్వాసం. తొమ్మిది రోజుల పాటు...ఈ కార్యక్రమాలన్నింటికి ఒక అమ్మాయి నాయకురాలిగా వ్యవహిస్తుంది. ఆమె తొమ్మిది రోజుల పాటు ఆకు కూరలు తింటూ శుచిగా ఉంటుంది. పెళ్లి కాని యువతులంతా బావి దగ్గరకు వెళ్లి పరిశుభ్రమైన ఇత్తడి బిందెల్లో నీళ్లు తెచ్చి పాటలు పాడుతారు. తరువాత గోధుమలు చల్లిన బుట్టలను తండా నాయకునికి ఇంటి ముంగిట్లో అరుగుపై కాని, వేదికపై గాని పెడతారు. మరుసటి రోజు నుంచి తొమ్మిది రోజుల పాటు రోజుకు మూడుసార్లు అమ్మాయిలు బుట్టల్లో నీళ్ల పోస్తు పాటలు పాడుతారు. తీజ్ పండుగను సేవా బాయ దండియాడీ అనే దేవత జరిపిస్తుందని, తీజ్ బుట్టలను పెట్టించిన దేవతనే స్వయంగా ఈ పండుగను జరిపిస్తుందని గిరిజనులు విశ్వసిస్తారు. ఏడో రోజు ఢమోళి అనే కార్యక్రమం నిర్వహిస్తారు. ప్రతి ఇంట్లో బియ్యం పిండితో చుర్మో రొట్టెలు చేసి వాటిని బెల్లంతో కలిపి ముద్దలు చేస్తారు. మరోవైపు తీజ్ ఉన్న ఇంటి ఆవరణలో సేవాబాయి, మేరామల పూజలు నిర్వహిస్తారు. మేరామల పూజ ఇంటి ముందు జొన్నలు నింపిన గోనే సంచులు ఉంచి దానిపై ఒక చిన్న బిందెలో నీళ్లు పోసి అందులో వేప మండలు వేస్తారు. మేక పోతులను తెచ్చి గొనె సంచులకు ఎదురుగా నిలబెట్టి దాని తలకు కాళ్లకు పసుపు రాస్తారు. నోటిలో నీళ్లు పోస్తారు. మేరామతల్లికి బలి ఇవ్వడం లంబాడీల ఆచారం. తొమ్మిదవ రోజున..తొమ్మిదవ రోజు పెళ్లి కాని యువతులు ఉదయం అందరూ కలిసి ప్రతి ఇంటింటికి వెళ్లి ఉయ్యాల ఆట ఆడుతారు. పాటలు పాడుతూ ఆ రెండు బొమ్మలను ఉయ్యాలలో కూర్చోబెట్టుకొని ఉయ్యాలలో ఊగుతూ పాటలు పాడుతారు. అమ్మాయిలు రేగు ముళ్లకు నాన బెట్టిన శనగల్ని గుచ్చుతారు. రేగుముళ్లకు గుచ్చిన శనగల్ని యువకులు రాల్చడంతో కార్యక్రమం ముగుస్తుంది. గణగోర్ దీన్ని శివపార్వతుల ప్రతిరూపంగా భావిస్తారు. నిమజ్జనానికి ముందు రోజు పుట్ట మట్టిని తెచ్చి రెండు విగ్రహాలను తయారు చేస్తారు. పూజారులైన ఆడ పిల్లలు హోమంలో నైవేద్యాన్ని సమర్పిస్తారు. ఢమోళీ ప్రతి ఇంటి నుంచి బియ్యపు పిండి, బెల్లం, నెయ్యితో ప్రత్యేకంగా తయారు చేసిన తీపి పదార్థాలు పెద్ద పాత్రలో వేసుకుని తలపై ప్రత్యేకంగా అలంకరించిన చుట్ట బట్టపై పట్టుకుని అలంకరించిన అద్దాలు, గవ్వలు, పూసలతో తయారు చేసిన పాత్రపై కప్పుకుని తీజ్ నెలకొల్పిన పెద్దాయన ఇంటికి వస్తారు.

**బుట్టల నిమజ్జనం**

తీజ్ బుట్టల్ని నీళ్లలో వదిలే ఆచారం ప్రకారం తండా నాయకుని ఆజ్ఞ మేరకు నది లేదా వాగు సమీపానికి డప్పులు వాయిస్తూ పాటలు పాడుతూ, నృత్యం చేస్తూ ఊరేగింపుగా బయలు దేరుతారు. కొంత మంది యువతులు తీజ్ తెచ్చిన బుట్టలను తీసుకొస్తారు. వారి పాదాలను సోదరులు కడుగుతారు. ఎవరికి తోచిన డబ్బులు చెల్లెళ్ల చేతుల్లో పెట్టి ఓదార్చుతారు. ఆ తరువాత మళ్లీ డప్పులు వాయిస్తూ ఘేవులారయే తోన శారేతీ మంగాయీ ఘేవులారయేతోన టపారే మా గోకి ని పాటలు



పాడుతూ ఎవరికి ఇంటికి వారు వెళ్లి పోతారు. దీంతో తీజ్ పండుగ ముగుస్తుంది. తీజ్ అంతరించి పోతున్న గిరిజన సంస్కృతి. దీనిని అపూర్వంగా కాపాడుకోవడానికి అడవి బిడ్డలు ప్రతి ఏటా భక్తిగా పూజిస్తారు.వారం పాటు ఆట పాటలువండుగ మొదలైన రోజు రాత్రి నుంచి అమ్మాయిలు తమ తండా నాయకుని ఇంటి ముంగిట్లో వారం రోజుల పాటు ఆనందోత్సాహాలతో ఆటలు, పాటలు నృత్యం చేస్తూ గడుపుతారు. పెళ్లి కాని అమ్మాయిలు ప్రతి ఇంటికి సోలెడు అరకిలో బియ్యం చొప్పున పోగుచేసుకుని వాటిని తండా నాయకునికి ఇస్తారు. ఆ నాయకుడు తన తోటి నాయకుణ్ణి పిలిపించి ఆ బియ్యాన్ని అమ్ముకొని గోధుమలు, శనగలు తెమ్మంటారు. ఆ గోధుమలను కన్నెపిల్లలు, స్త్రీలు తండా నాయకునితో పాటు తండా పెద్దల సమక్షంలో పాటలు పాడుకుంటూ ఇత్తడి బిందెలో నానబెడుతారు. అప్పుడే తండా ప్రజలంతా ప్రతి ఇంటి నుంచి ఒక బుట్టను తయారు చేసుకొని ఆవు ఎరువును తమ తమ బుట్టలలో వేసుకొని కుటుంబ సమేతంగా నాయకుని ఇంటి ముందుకు వస్తారు. ఆ బుట్టలను ఒకే చోట వరుస క్రమంలో పెట్టి నాన బెట్టి గోధుమలను బుట్టలో చల్లుతాడు. అదను గోధుమలు చల్లుతున్నప్పుడు చుట్టూ కూర్చున్న అమ్మాయిలు, స్త్రీలు పాటలు పాడుతారు.. ఈ కార్యక్రమంలో తీజ్ ఉత్సవ కమిటీ నాయకులు సేవాలాల్ సేన మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భుక్య రవి నాయక్ ఉపాధ్యాయ సంఘం నాయకులు బాబు సార్ అజ్మీర రూపుల నాయక్ బానోతు రవీందర్ నాయక్ బి గోపాల్ నాయక్ అజ్మీర కోటేశ్వరరావు నాయక్ కిషన్ నాయక్ రాందాస్ నాయక్ చినా నాయక్ రామారావు నాయక్ రాంబాబు నాయక్ ప్రసాద్ రవి నాయక్ రంగన్న నాయక్ లాల్ సింగ్ నాయక్ శ్రీధర్ నాయక్ మోతిలాల్ నాయక్ బిక్షపతి నాయక్ అజ్మీర శంకర్ నాయక్ నరేష్ నాయక్ సురేష్ నాయక్ పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు